10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

బుధవారం 18 సెప్టెంబర్ 2024 పేజీలు 9



ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ గౌతమ్ మొక్కను అందజేత..



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి..

- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు..
- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి..
- ఎమ్మెల్సీకి పుష్ప గుచ్ఛం అందజేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..
- అదనపు కలెక్టర్‌లు విజయేందర్ రెడ్డి,రాధికా గుప్తా ముఖ్య అతిథికి సాదరంగా ఆహ్వానించారు..
- ప్రజాపాలన దినోత్సవం జెండా ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించిన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి..

# మహనీయుల త్యాగఫలితమే తెలంగాణ రాష్ట్రం

### అదే పోరాట స్ఫూర్తితోనే జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలి:ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 17:** వేలాది మంది మహనీయుల అసమాన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ.. ఆ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని మేడ్చల్ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ డా.పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళ వారం తెలంగాణ ప్రజాపాలన

-2లో



మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి ఐపీఎస్‌కి అదనపు కలెక్టర్ మొక్కను అందజేత..



# గల్లీల్లో ఉరికిచ్చి కొడుతం..!

### ఎమ్మెల్యే వివేకానందపై.. మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్ ఆగ్రహం..



యాక్షన్ రియాక్షన్

- సీఎం రేవంత్‌రెడ్డిపై మాట్లాడే ముందు నాలుక అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిక..
- టీడీపీలో గెలిచి పార్టీ పిరాయించిన నువ్వు కాంగ్రెస్ నాయకులపై మాట్లాడే అర్హత లేదని విమర్శ..
- గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు..
- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు..
- హైదరాబాద్ సంస్థానం భారతదేశ అంతర్భాగంలో విలీనమైన రోజును ప్రజా కోణాన్ని జోడించి వేడుకలు

-3లో

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్యే వివేకానంద వ్యాఖ్యలకు కూనా శ్రీశైలంగౌడ్ ఫైర్..
- ఎమ్మెల్యే వివేకానందపై శ్రీశైలంగౌడ్ వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేతలు, కార్పొరేటర్‌లు మాస్ వార్నింగ్..
- ఎమ్మెల్యేపై వ్యాఖ్యలను నిరసిస్తూ చింతల్ క్యాంపు ఆఫీస్‌లో బీఆర్ఎస్ నేతల పత్రికా సమావేశం..
- పలు పార్టీల్లోకి మారిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ తమ నాయకున్ని విమర్శించడం హాస్యాస్పదం..
- సంస్కారహీనంగా తల్లిదండ్రుల ప్రస్తావనతో దూషించి నందుకు చేయిచేసుకున్నారని..!
- 24గంటలు గడవక ముందే, తమ నాయకుడు వివేకానంద సంస్కారంతో క్షమాపణ చెప్పారు..
- పత్రికా సమావేశంలో కాంగ్రెస్‌పై గులాబీ దండు విశ్వరూపం చూపెడుతోంది..



# మాజీ ఎమ్మెల్యేపై.. ధ్వజమెత్తిన బీఆర్ఎస్ నేతలు..

### కుత్బుల్లాపూర్‌లో పొలిటికల్ వార్.. బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ పరస్పర మాటల యుద్ధం..

-3 లో

# సర్ధార్ వల్లబాయ్ పటేల్‌కు బీజేపీకి సంబంధమే లేదు



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ విలీనం అయినప్పుడు బీజేపీ పుట్టనే లేదని, బీజేపీ దిగజారుడు రాజకీయాలు చేస్తుందని టీపీసీసీ ఛీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. గాంధీభవన్‌వద్ద తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. తెలంగాణ విలీనం గురించి మాట్లాడే హక్కు బీజేపీకి లేదన్నారు.

-3 లో

# మాజీ ఎమ్మెల్యేపై.. ధ్వజమెత్తిన బీఆర్ఎస్ నేతలు..





## అధికార పార్టీలో ఉన్న నీకు ఆదరణ లేదని ఎద్దేవా..

ఒకసారి కార్పొరేషన్ చైర్మన్, ఒకసారి ఎమ్మెల్యేగా పనిచేసిన శ్రీశైలంగౌడ్ తమ్ముడిని కార్పొరేటర్‌గా గెలిపించుకోలేని అసమర్ధ నేతవని దూషించారు.. రైతు రుణమాఫీ జరగలేదని మేడ్చల్లో రైతు చనిపోతే మీవంతుగా ఏం చేశారు మీరు, ప్రభుత్వాన్ని నిలదీశారా అంటూ ప్రశ్నించారు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న ప్రతిచోట మీరు ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధిపై మాట్లాడి తర్వాత కొట్లాడండి అంటూ సూచించారు.. సొంత లాభాన్ని ఆశించకుండా, ప్రజల సంక్షేమం కోసం వచ్చిన నాయకుడు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులను టచ్ చేస్తే మిమ్మల్ని ప్రజా క్షేత్రంలో తిరగనియ్యంని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కెఎం.గౌరిష్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, ఉద్యమ కారులు సంపత్ మాధవరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, కాలే నాగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, యువ నాయకులు శౌకత్, నదీమ్ రాయ్, సతీష్, ఇస్మాయిల్, మూసా ఖాన్, మెట్ల శ్రీను, యేసు, ఆటో బలరాం, బాల మల్లేష్, కాలే గణేష్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.



## పాలన చేతకాక ప్రతిపక్ష నేతలను అరెస్టు చేస్తే..!

దమ్ముంటే ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించండి. 100 సీట్లు గెలవడం ఖాయం అంటూ బీఆర్ఎస్ నాయకులు సవాల్ విసిరారు.. పరిపాలన చేతకాక ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను అరెస్టు చేస్తే ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మద్దతు తెలుపుతూ పోలీస్ స్టేషన్లనే ముట్టడించారని అన్నారు.. ఆరు గ్యారెంటీలలో తులం బంగారం ఏమైంది..? దీనిపై మీరు ప్రభుత్వాన్ని ప్రశ్నించ లేక పోయినా..! కూనా శ్రీశైలంగౌడ్, ఎమ్మెల్యే వివేకానంద భాషగురించి మాట్లాడడం అవగాహనా రాహిత్యంగా పేర్కొన్నారు.. పల్లీలు, అమ్ముకునే వ్యక్తిత్వం తమకు లేదని, అది నీది అంటూ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్‌పై బీఆర్ఎస్ నేతలు నిప్పులు చెరిగారు.. తమ బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని అడిగితే..! తమ నాయకుడు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద భాష ఏమిటనేది..? పోచారం శ్రీనివాస్ రెడ్డి చెబుతారని అన్నారు..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 17:** కుత్బుల్లాపూ ర్‌లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ పార్టీల నడుమ పరస్పర మాటల యుద్ధంతో వేడెక్కి పోతోంది.. ఇరువర్గాల నాయకులు తాజా, మాజీ ఎమ్మెల్యేల వ్యాఖ్యలపై ఒకరిపై మరొకరు విరుచుకుపడి దూషించు కుంటున్నారు.. ఈ నేపథ్యంలో మంగళవారం బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్‌కి తగ్గపోరుగా కౌంటర్ ఇచ్చారు.. బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి, బిజెపి, కాంగ్రెస్ పార్టీ అంటూ అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలోకి మారే, కూనా శ్రీశైలంగౌడ్ పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని..! చింతల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్‌ను బీఆర్ఎస్ కార్పోరేటర్లు కడిగిపారేశారు.. కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని అవమానించే విధంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ కార్పోరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు విలేకరుల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు.. విద్యావంతుడు ఎమ్మెల్యే వివేకానందను విమర్శించే స్థాయి శ్రీశైలంగౌడ్‌కి లేదని ఎద్దేవా చేశారు..

## నిత్యం ఉరుకులు పరుగులతో.. జనంలోకి ఎమ్మెల్యే వివేకానంద..

ప్రజాక్షేత్రంలో నిత్యం ఉంటూ అందరితో ఆప్యాయంగా కలిసిమెలిసి మాట్లాడే నాయకుడు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అంటూ గుర్తు చేశారు.. కత్బుల్లాపూర్‌ను వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారు కాబట్టే, మూడు పర్యాయాలు గెలిపించారని బీఆర్ఎస్ నేతలు కౌంటర్ ఇచ్చారు.. ఎన్నికల్లో సానుభూతి ఓట్ల కోసం, సంస్కారం లేకుండా ఎమ్మెల్యే తల్లిదండ్రులను తిట్టినందుకే కాస్త సహనాన్ని కోల్పోయారు.. ఏదిఏమైనప్పటికీ ఒక వ్యక్తిపై చేయి చేసుకోవడం మంచిది కాదని భావించిన ఎమ్మెల్యే వివేకానంద సంస్కారంతో వ్యవహరించి, 24 గంటల్లో క్షమాపణ చెప్పి తన వివేకాన్ని చాటుకున్న నాయకుడు తమ ఎమ్మెల్యే అంటూ ప్రతిస్పందనగా సమాధానం ఇచ్చారు.. నిత్యం ఉరుకులు, పరుగులతో జనంలో తిరిగే నాయకుడు ఎమ్మెల్యేను భగాయించడం తర్వాత విషయం.. ముందు నువ్వు పొద్దున ఆయనతో ప్రజల్లో పరుగులు చేస్తే చాలని ఎద్దేవా చేశారు.. మేమే గనక భగాయించాలని అనుకుంటే రాష్ట్రవ్యాప్తంగా మీ కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు తిరగలేరని. ఇప్పటికే ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చకుండా జనంలో ముఖం లేకుండా దొంగ చాటున తిరుగుతున్నారని అన్నారు..

